# మనమంతా ప్రజా సేవకులం
## - సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు
## - సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

నల్లమాడ జనవరి 03 ప్రభాతవార్త,

మనమంతా ప్రజా సేవకులమని బాధ్యతగా ప్రజల సమస్యల పరిష్కాం కోసం కలిసికట్టుగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పిలుపునిచ్చారు. నల్లమాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ సునితాబాయి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి కట్టుగా బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల నుంచి అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటికి అధికారులు ప్రజల సమస్యలు పరిష్కరించకుండ అలసత్వం చూపుతున్నారని అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజలు కార్యాలయాల చుట్టూ పదేపదే తిప్పుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అధికారుల్లో మార్పు రావాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవచూ పాలన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో గ్రామాల నుంచి విద్యుత్, తాగునీ రు, రెవిన్యూ, భూ తగాదాలు, వీధిలైట్లు సమస్యల అధికంగా ఉన్నాయని పలువురు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే ఆయా సమస్యలను పరిష్కరించాలను ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. గత టీడీపీ ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇంటి పట్టాల జాబి తాతో పాటు తహశీల్దార్ కార్యాలయం సమీపంలో మంజూరు చేసిన ఇంటి పట్టాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ రంగనాయకులకు ఆదేశించారు. సర్వసభ్య సమావేశానికి హాజరు కాని అధికాలకు తక్షణ నోటీసులు ఇవ్వాలని ఎంపీడీఓ విల్సన్ ఆదేశించారు. ఇకపై మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

# పోలీసుల తీరుపై కదిరి శ్రీకాంత్‌రెడ్డి ఫైర్
## - ఫిర్యాదు చేసినా కేసులు కట్టని పోలీసులు - దొంగలతో పోలీసులు లాలూచీ పడ్డారా ? - దో నంబర్ దందాలు చేయాలనుకుంటే ఇక్కడ కుదరదు - జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జనవరి 3 ప్రభాతవార్త

జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి తాడిపత్రి పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలోఆయన మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన పెద్దవడుగూరు మండల నాయకుడు దూద్‌వలి తనకు సంబంధించిన స్థలాన్ని దొంగ పత్రాలు సృష్టించి దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని గత సంవత్సరం ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేశారు కానీ శిక్షలు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తమ జీతాలు సరిపోక దొంగలతో లాలూచీ పడ్డారా అంటూ విమర్శలు గుప్పించారు. దో నెంబర్ దందాలు చేయాలనుకుంటే ఇక్కడ కుదరదన్నారు. రాజకీయ నాయకులకు న్యాయం జరగకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. స్థానిక డిఎస్‌పి రామకృష్ణుడు కేసు కట్టవద్దని ఎస్‌ఐకి చెప్పినట్లు తన వద్ద ఆధారాలు వున్నాయని పోలీ సుల వ్యవహార శైలిపై అసహ నం వ్యక్తం చేశారు. పోలీసులు ప్రజల కోసం పనిచేయాలని తప్పు చేసిన వారికి శిక్ష పడేలా చూడా లని హితవు పలికారు. గత ప్రభుత్వంలో లాగా ఇప్పుడు చేయాలంటే కుదరదని పనిచేయడం ఇష్టం లేకపోతే ట్రాన్స్ ఫర్ పెట్టుకుని వెళ్లవచ్చని అధికారు లకు సూచించారు. ఇదే విషయంపై హోంమినిస్టర్ అనితమ్మ, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళతామన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో డ్యూటీ అయినా సక్రమంగా చేయండి లేదా బదిలీపై వెళ్లాలని ఆయన పోలీసు అధికారులకు సలహా ఇచ్చారు.



మాట్లాడుతున్న కదిరి శ్రీకాంత్‌రెడ్డి

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
## - సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం
## - ప్రభుత్వ తీరును ఎండగడతాం - సిపిఐ నాయకులు

తాడిపత్రిటౌన్, జనవరి 3 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని సిపిఐ నాయకులు మండిపడ్డారు. పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో శుక్రవారం సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గం కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. అంతేకాకుండా ఎన్నికల హామీల్లో విద్యుత్ చార్జీలు పెంచబోమని వాగ్దానాలు చేశారని మరలా ఇప్పుడు ట్రూఅప్ చార్జి, సర్దుబాటు చార్జీల పేరుతోన విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపం ఎంత వరకు సమంజసమన్నారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు కానీ ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరును ఎండగడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పెద్దవడు గూరు సూర్యనారా యణరెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు కేశవరెడ్డి, సంతోష్, సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్య, రజక వృత్తిదారుల సమైక్య సంఘం అధ్యక్షులు శ్రీరాము లు, రైతు సంఘం నాయ కులు నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎస్‌టియు స్టడీ మెటీరియల్ పంపిణీ

నంబులపూలకుంట, జనవరి 3 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కోసం ఎస్టీయు రూపొందించిన స్టడీ మెటీరియల్‌ని స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎస్‌టియు రూపొందించిన 10వ తరగతి స్టడీ మెటీరియల్ గీర్వాణి స్వచ్ఛంద సంస్థ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం మంచి పరిణావమన్నారు. ఒకవైపు ఉపాధ్యాయుల హక్కుల కోసం, సమస్యల సాధన కోసం పోరాడుతూనే మరోవైపు దాతల సహకారంతో ఇలాంటి విద్యార్థులకు ఉపయుక్తమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం హర్షించ దగ్గ పరిణామమన్నారు. ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజులు యాదవ్ మాట్లాడుతూ.. 10వ తరగతి విద్యార్థులకోసం ఎస్టీయు ఎంతో మంది నిపుణులతో రూపొందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అన్ని సబ్జెక్టుల్లోని అన్ని ముఖ్యమైన పాఠశాలల నుంచి ముఖ్యమైన ప్రశ్నలు స్టడీ మెటీరియల్‌లో పొందుపరిచారని, పరీక్షలను సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇందుకు సహకరించిన గీర్వాణి స్వచ్ఛంద సేవా సంస్థ వారికి జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గీర్వాణి స్వచ్ఛంద సంస్థ నుంచి గంగశేఖర్, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓ సుబ్బి రెడ్డి, ప్రధానోపాధ్యాయు రాలు శిరీష, జిల్లా కౌన్సిలర్ రమణనాయక్, రహీం, గోవర్దన్‌రెడ్డి, సంపత్‌కుమార్, రమణయ్య, రమణారెడ్డి, షఫీ, సుదర్శన గోపాల్, ముషీర్ అహ్మద్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.


మెటీరియల్‌ను చూపుతున్న విద్యార్థులు

# కమీషనర్ తీరుపై మండిపడిన సిఐటియు నాయకులు

తాడిపత్రిటౌన్, జనవరి 3 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల సమస్యలపై స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ కార్మికులపై మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ అనుచిత వ్యాఖ్యలు చేశారని సిఐటియు నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏటిఎం నాగరాజు, సిఐటియు నగర కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ సెక్షన్ రెగ్యులర్ కార్మికుల సమస్యలపై గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటి కూటమి ప్రభుత్వం అమలు చేయాలని పలు డిమాండ్లతో ధర్నా చేపట్టారు. పారిశుద్ధ్య పనులకు అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాలని మున్సిపల్ కార్మికులు అనేక సమస్యలు పెండింగ్‌లో వుంటే కమీషనర్ కార్మికుల సమక్షంలో కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుని సమస్యలు పరిష్కారం దిశగా నడిచేది పోయి నిర్లక్ష్యంగా మాట్లాడడం సరికాదన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా నడవకపోతే భవిష్యత్తులో ఛలో తాడిపత్రి అనే పేరుతో కార్మికులం దరినీ కలుపుకుని తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రామాంజినేయులు, జగన్ మోహన్, జుబేర్, శ్రీరాములు, మహబూబ్‌బాష, ప్రసాద్, వన్నూరప్ప, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

## కిషోరి వికాసం మండల స్థాయి శిక్షకుల శిక్షణ తరగతులు.


కిషోర వికాసం శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగరత్నమ్మ.


మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలకు హాజరైన పలు శాఖల సిబ్బంది.

నల్లచెరువు, జనవరి 03 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నందు శుక్రవారం ఐసిడిఎస్ సిడిపిఓ గంగరత్నమ్మ, సూపర్వైజర్ రఫీ ఉన్నిష ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు, ఏఎన్ఎం, మహిళా పోలీసులకు, కిషోరి వికాసం శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ గంగరత్నమ్మ మాట్లాడుతూ ఉజ్వల ఆరోగ్య కరమైన సాధికారిక దిశగా కిషోరులు వేసే ప్రతి అడుగు మనమంతా సమిష్టి కృషితో పనిచేయాలని, బడి బయట ఉన్న కిషోర బాలికలను గ్రామంలో పెద్దలు సమక్షంలో సంగం ఏర్పాటు చేసుకొని పరిష్కారం దానికి కృషి చేయాలని, 11 నుండి 18ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం భద్రత పట్ల మెరుగుపరచడం చదువుల స్కీములు వంటి వర్తిస్తాయని, ఆడపిల్లలను బాగా చదివించాలని, తల్లిదండ్రుల అవగాహన కల్పిస్తూ తెలపాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, స్వచ్ఛంద సంస్థ శ్రీనివాసులు నాయుడు, రాజారెడ్డి టీచర్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, టీచర్స్ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠాలు బోధించిన ఎమ్మెల్యే పల్లె సింధూర

నల్లమాడ జనవరి 03 ప్రభాతవార్త,

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వివరాల్లోకి వెళ్లితే శుక్రవారం రెడ్డిపల్లి రామా పురం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి 10వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల పాఠాన్ని బోధించారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. పదవతరగతి పరీక్షలు మార్చిలో జరగనుండగా సిలబస్ ఎంత వరకు పూర్తి చేశారని ఉపాధ్యాయు లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ పదవతరగతి పరీక్షా ఫలితాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యతోనే మనిషికి సమాజంలో తగిన గుర్తిం పు లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరా లను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాజకీయంగా నిత్యం బిజిగా ఉండే ఎమ్మెల్యే సింధూరరెడ్డి అవసరమైతే తాను విద్యార్థులకు పాఠాలు కూడ బోధించ గలనని రుజువు చేశారు.


విద్యార్థులకు పాఠాలను బోధిస్తున్న ఎమ్మెలే పల్లె సింధూర

## ఆకట్టుకున్న విజ్ఞానశాస్త్ర ప్రదర్శన

నల్లమాడ, జనవరి 03 ప్రభాతవార్త,

స్థానిక పాత బాలాజీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఫేర్) ఆకట్టుకుంది. ఎల్‌కేజీ నుంచి తొమ్మిదో తరగతి వరకు చదివే విద్యా ర్థినీ విద్యార్థులు వివిధ రకాల నమూనాలు రూపొందించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమా నికి ఎంఈఓలు వేమనారాయణ, సురేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై నమూనాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి సైన్స్‌ఫేర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తరచూ ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం మరింత పెరుగుతుందన్నారు. ఈ విజ్ఞానశాస్త్ర ప్రదర్శన తిలకించడానికి విద్యార్థుల తల్లితండ్రులతో పాటు మండలంలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు హాజరై తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పోలే వెంకటరెడ్డి, కరస్పాండెంట్ స్వర్ణలత, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.


సైన్స్ నమూనాలను ప్రదర్శిస్తు విద్యార్థులు

## యువ రైతులకు డ్రోన్ పైలెట్‌లు కొరకు శిక్షణ తరగతులు.

నల్లచెరువు, జనవరి 03 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి ఏఓ భారతి శుక్రవారం పత్రిక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ లేదా డిప్లమా, అగ్రికల్చర్, ఇంజనీరింగ్ చేసిన యువ రైతులకు శిక్షణ తరగతులు 15రోజుల పాటు డ్రోన్ పైలెట్ శిక్షణ తరగతులు ఇవ్వబడునని, దీని కొరకు అర్హత ఉన్న యువ రైతులు వారి అప్లికేషన్ తోపాటు పట్టాదారు పాస్‌బుక్‌లు జతపరించి వ్యవసాయ కేంద్రం నందు అందజేయాలని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం రైతులకు సులువుగా వేసిన పంటలకు స్ప్రే చేయడానికి, డ్రోన్, పైలెట్ శిక్షణ తరగతులు జరపబడునని, ఆర్‌కెవివై పథకం కింద 80శాతం సబ్సీడి పైన రైతులకు అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు మీ రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలిసి డిటెయిల్స్ ఇవ్వాలని తెలిపారు.


మండల వ్యవసాయ అధికారి ఏఓ భారతి

## బిజెపి మండల కన్వీనర్‌గా అంజన్‌రెడ్డి

ముదిగుబ్బ, జనవరి 3 ప్రభాతవార్త

ముదిగుబ్బ మండల బిజెపి కన్వీనర్‌గా ఈదలపల్లి అంజన్‌రెడ్డిని ఎన్నుకు న్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో అంజన్‌రెడ్డిని ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నారు. ధర్మవరం బిజెపి ఇన్‌చార్జ్ హరీష్ సమక్షంలో బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు ఈ ఎన్నిక జరిగిందన్నారు. ఎంపిపి ఆదినారాయణయాదవ్‌కు ముఖ్యఅనుచరునిగా వున్న అంజన్‌రెడ్డి ఎన్నిక కావడం పట్ల ముదిగుబ్బ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు బిజెపిలో చేరానని ఎన్నికల సమయంలో తనవంతు పార్టీకి చేసిన కృషిని దృష్టిలో వుంచుకుని ధర్మవరం బిజెపి ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ యాదవ్ తన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించారన్నారు. నాపై నమ్మకం వుంచి పార్టీ అధిష్టానం తనను మండల కన్వీనర్‌గా ఎంపిక చేయడం పట్ల ఆయన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సోముల ప్రకాష్, పసుపులేటి వెంకటేష్, ఇందుకూరు ఓబిరెడ్డి, పొడరాళ్లపల్లి సర్పంచు నాగభూషణ, రామాచారి, నాగభూషణ, చిన్నకోట్ల రాజా, తదితరులు పాల్గొన్నారు.


అంజన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపిపి ఆదినారాయణయాదవ్

## బాల్య వివాహాలు సమాజ ప్రగతికి అవరోధాలు - సిడిపిఒ


బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న సిడిపిఒ


కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడి కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది

యల్లనూరు, జనవరి 3 ప్రభాతవార్త

బాల్య వివాహాలు వద్దు చదువు ముద్దు అని ఐసిడిఎస్ సిడిపిఒ భారతి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో భేటీ బచావో భేటీ పడావో బాలల హక్కుల చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజ ప్రగతికి అవరోధాలు అన్నారు. వాటిని ఆపడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు జరుగుతాయన్నారు. చిన్న వయసులోనే గర్భం దాల్చడం అనారోగ్యాలకు గురి కావడం జరుగుతుందని ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాజమణి, అంగన్‌వాడి టీచర్లు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## 17 మద్యం బాటిళ్లు స్వాధీనం

పెద్దవడుగూరు, జనవరి 3 ప్రభాతవార్త

మండలంలోని పి.రామరాజుపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రామకృష్ణ అనే వ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి అక్రమంగా మద్యం విక్రయి స్తున్న రామకృష్ణను అదుపులోకి అతని వద్ద నుండి 17 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ

## భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు -తహశీల్దార్ శేషారెడ్డి

పుట్లూరు, జనవరి 3 ప్రభాతవార్త

భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు గ్రామస్థాయిలో నిర్వహించడం జరుగుతోందని తహశీల్దార్ శేషారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చింతకుంట, కందికాపుల గ్రామాల్లో తహశీల్దార్ ఆధ్వర్యం లో రెవెన్యూ సదస్సులను నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గ్రామస్థాయిలో భూ సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామసభలో 17 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శాంతి, దేవాదాయశాఖ అధికారి ఆదినారాయణరెడ్డి, విఆర్ఒ వెంకటేశ్వ రరావు, నరసింహ, గ్రామ సర్వేయర్లు ఆనంద్, మస్తాన్, మాధవి, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

అమడగూరు, జనవరి 3 ప్రభాతవార్త

అమడగూరు పోలీసుస్టేషన్ పరిధిలో ఎస్ఐ వెంకటనారాయణ శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. ఆర్‌సిలు, లైసెన్స్‌లు, హెల్మెట్లు కలిగి వుండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాల్లో తరలించరాదని, అతివేగం ప్రమాదకరమ న్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. కర్ణాటక మద్యం అమ్మినా రవాణా చేసినా వారిపై చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్, భాస్కర్, రమేష్, భార్గవ్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


. వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఐ వెంకటనారాయణ

## 8లోగా సభ జరపకపోతే సండూరు ఎమ్మెల్యే ఇంటి వద్ద ధర్నా


పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న కర్ణాటక ప్రాంత రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యు.బసవరాజ్

బళ్లారి, జనవరి03, ప్రభాతవార్త; సండూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కుడితిని, చుట్టుపక్కల గ్రామాల్లో భారీ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం స్వాధీన పరుచుకున్న భూములకు హెచ్చు పరిహారం రైతులకు ఇవ్వాలని, లేనిపక్షంలో పరిశ్రమలు ప్రారంభించాలని లేదా రైతుల భూములు తిరిగి రైతులకు వాపసు ఇవ్వాలని, ఈనెల 8వ తేదీలోగా రైతులతో చర్చించేందుకు సీఎం సభకు ఆహ్వానించాలని, లేనిపక్షంలో 9వ తేదీ నుంచి సండూరు ఎమ్మెల్యే అన్నపూర్ణ నివాసం వద్ద నిరవధిక ధర్నా చేపడతామని కర్ణాటక ప్రాంత రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యు.బసవరాజ్ హెచ్చరించారు. స్థానిక పత్రికాభవన్‌లో శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన కుడితిని ప్రాంతంలో లక్ష్మిమిట్టల్, ఉత్తమ్‌గాల్వా, ఎన్ఎండీసీ కంపెనీలకు కేఐడీబీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 12,500 ఎకరాలు రైతుల నుంచి స్వాధీన పరుచుకుని సదరు కంపెనీలకు కేటాయించారని, భూములు స్వాధీనం చేసుకుని 14 సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఫ్యాక్టరీల నిర్మాణం జరగలేదని, రైతులకు న్యాయ సమ్మతమైన భూముల ధరల డబ్బు చెల్లించలేదని, ఫ్యాక్టరీలైనా ప్రారంభించాలని లేదా రైతుల భూములు రైతులకు ఇవ్వాలని, గత 748 రోజులుగా పోరాటం కుడితినిలో జరుపుతున్నారన్నారు. సండూరు ఉప ఎన్నికల సందర్భంలో సీఎం సిద్ధరామయ్య, ఎమ్మెల్యేలు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బెళగావి విధాన సభ సమావేశాల్లోనూ సభ జరిపి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు జనవరి 8వ తేదీలోగా సభను జరపకపోతే 9 నుంచి తాము సండూరు ఎమ్మెల్యే ఇంటి ఎదుట పోరాటం చేపట్టేందుకు తీర్మానించినట్లు బసవరాజ్ తెలిపారు. ఈ సందర్భంలో సీఐటీయూ జిల్లాధ్యక్షుడు జె.సత్యబాబు, ఎం.తిప్పయ్యస్వామి, శేఖర్, శివరామిరెడ్డి, అంజినప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలి
### -నేటి నుండి అనంత నగర ప్రజలకు తాగునీటి సరఫరా
### -నగర మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 3 ప్రభాతవార్త

నగర ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను నగర మేయర్ మహమ్మద్‌వసీం ఆదేశించారు. నగరానికి తాగునీటి అందించే పైపులైన్ లీకేజి కావడంతో జరుగుతున్న మరమ్మతు పనులను శుక్రవారం నగర మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ కమీషనర్ రామ లింగేశ్వర్‌లతో కలిసి పరిశీలించా రు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మరమ్మ తుల అనంతరం నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు అందించాలన్నారు. నీటి లీకేజిలు అరికట్టి తాగునీరు వృధా కాకుండా చూడాలని ఆదేశించారు. వేసవికాలంలో మోటర్లు కాలిపోతే స్టాండ్ బై మోటర్‌ను అందుబాటులో వుంచుకుని వెంటనే సమస్య పరిష్కరిం చాలన్నారు. అధికారులు యుద్ధప్రాతి పదికన శుక్రవారం సాయంత్రానికి మరమ్మతు పనులు పూర్తి చేశారు. శనివారం ఉదయం నుండి యదాతథంగా మంచి నీరు సరఫరా అవుతుందని మేయర్ ప్రజలకు తెలియచేశారు. మేయర్ వెంట కార్పోరేటర్లు అబుసాలేహా, సైఫుల్లాబేగ్, కమల్ భూషణ్, రహం తుల్లా, ఈఈ రాధాకృష్ణ, డిఇ నరసింహులు, ఏఇ రాజశేఖర్‌రెడ్డి, ట్యాప్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాష, వైసిపి నాయకులు కాకర్ల శీనా, తదితరులు వున్నారు.


మరమ్మతు పనులను పరిశీలి స్తున్న నగర మేయర్ మహమ్మద్‌వసీం

## ఆరోగ్యశాఖ ఉద్యోగి వెంకటేష్‌పై రేప్ కేసు

బళ్లారి, జనవరి03, ప్రభాతవార్త; నగరంలోని ఆరోగ్యశాఖ కార్యాలయం మలేరియా విభాగం సూపరింటెండెంట్‌గా ఉన్న వి.కె.వెంకటేష్‌పై అత్యాచారం కేసు నమోదయ్యింది. విమ్స్ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న చైత్ర అనే మహిళ స్థానిక మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. విమ్స్ ఆసుపత్రిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా 2019 నుంచి పనిచేస్తున్న చైత్ర అనే యువతికి ఆరోగ్యశాఖ నుంచి డిప్యూటేషన్‌పై విమ్స్‌కు వెళ్లిన వెంకటేష్ పదేపదే లైంగిక వేధింపులకు గురి చేశారని, అయినా ఆమె సహించుకుని తన బాధను దిగమింగుకుంది. అయితే ఇటీవల గత నవంబర్ నెలలో తాను విమ్స్ ఆసుపత్రిలో డ్యూటీలో ఉండగా జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న వెంకటేష్ విమ్స్ ఆసుపత్రికి వచ్చి నీతో పని ఉంది రా అంటూ తనను కారులో తీసుకెళ్లాడని, అక్కడ జన సంచారంలేని ప్రాంతంలో తనపై అత్యాచారానికి పాల్పడినట్లు ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నది. ఇలా అనేకసార్లు తనను బెదిరించి లైంగికవాంఛలు తీర్చుకున్నాడని, తనకు తెలియకుండా ఫోటోలు, వీడియోలు తీసి బెదిరింపులకు గురి చేశారని, తన పేరు చెబితే సోషల్ మీడియాలో బహిర్గతం చేస్తానని హెచ్చరించాడని తెలిపింది. దీంతో తాను మానసిక క్షోభకు గురైనట్లు, తనకు న్యాయం కల్పించాలని మహిళా పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు చైత్ర ఫిర్యాదు చేసింది. చట్టరీత్యా వెంకటేష్‌పై చర్యలు తీసుకోవాలని కోరింది. బాధితురాలికి మద్దతు తెలుపుతూ పలు సంఘసంస్థలు డిమాండ్ చేశాయి.


ఆరోగ్యశాఖ సూపరింటెండెంట్ వి.కె.వెంకటేష్

## బళ్లారిలో ఘనంగా సావిత్రిభాయి బాపులే జయంతి

బళ్లారి, జనవరి03, ప్రభాతవార్త; నగరంలోని స్నేహసంపుట సభా భవనంలో కర్ణాటక మానవ బంధుత్వ వేదిక జిల్లాశాఖ సంచాలకుడు సంగనకల్ విజయ్‌కుమార్ నేతృత్వంలో సావిత్రిభాయిబాపులే జయంతి ఆచరణ ఘనంగా చేశారు. సావిత్రిభాయిబాపులే చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి నివాళులు అర్పించారు. పలువురు ప్రముఖులు పాల్గొని సావిత్రిభాయిబాపులే జీవిత సాధనల గురించి ప్రసంగించారు. అక్షరజ్ఞానం లేని సావిత్రిభాయిబాపులేకు జ్యోతిబాపులే విద్యామార్గం చూపించడం ద్వారా భార్యా భర్తలిద్దరూ ఈ దేశానికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ఆనాడు ఆచరణలో ఉన్న అస్పృశ్యత పద్ధతిని ఎదుర్కొని దాని నిర్మూలనకు కృషి చేశారని, అందరూ విద్యనభ్యసించడంలో సమానులేనని సమాజానికి చెబుతూ పాఠశాలల్లో కలిసికట్టుగా చదువుకునే అవకాశం కల్పించిన మహోన్నతురాలు సావిత్రిభాయిబాపులేనని చెప్పారు.

## బాగా చదివి మంచి మార్కులు సాధించాలి- ఎంఇఓ

అగళి, జనవరి 3 ప్రభాతవార్త



మావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ

అగళి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు సక్రమంగా చదవడం లేదని మంచి మార్కులు రావడం లేదని వరుసగా రెండు రోజులపాటు ఆదర్శ పాఠశాలను ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరై హాస్టల్‌తోపాటు ఆదర్శ పాఠశాలను తనిఖీ నిర్వహించగా విద్యార్థులు నూటికి 3.. 5.. మార్కులతో సరిపెట్టుకున్నారని, అందుకే ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తిరిగి పాఠశాలను సందర్శిస్తామని, అప్పటికీ మారకపోతే కఠిన చర్యలు ఉంటాయని, స్టాఫ్‌ను ఆదేశించడంతో ఎంఈఓ భాస్కర్, ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు, ప్రిన్సిపాల్ జాఫర్ అధ్యాపక బృందం ప్రతి ఊరికి ప్రత్యేకంగా వెళ్లి పేరెంట్స్‌తో అత్యవసర సమావేశం నిర్వహించారు. అద్యాపకులుగా, ఉపాధ్యాయులుగా తాము బోదించే పాఠాలతోపాటు తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా చాలా అవసరమని ఎంఈఓ భాస్కర్ ఈ సందర్భంగా తెలిపారు. రాబోవు రోజుల్లో విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలు సాధించే విధంగా ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసుకుని ప్రత్యేక శిక్షణ ఇచ్చి మంచి మార్కులు తెచ్చుకోవడానికి కృషి చేస్తామన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం

అగళి, జనవరి 3 ప్రభాతవార్త



ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, జడ్పిటిసి

మండల కేంద్రమైన అగళి శంకరేశ్వరస్వామి దేవాలయం వద్ద అయ్యప్ప మాలలు ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. మధుగిరి నుంచి గురుస్వామిని పిలిపించి గణపతి, అయ్యప్ప, సుబ్రహ్మణ్య దేవుళ్లకు పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు ఇరుముడిని కట్టారు. దేవాలయం ప్రాంగణం అంతా మాలలు ధరించిన స్వాములతో అయ్యప్ప స్వాముల నామంతో మారుమ్రోగింది. స్వాములు ఇరుముడితోపాటు పూల దండలను వేసుకున్నారు. మాలలు ధరించిన స్వామి వారికి సంబంధించిన కుటుంబాలకు స్వాములకు ఓళిగలు, కుడాలు, పాయాసంతో కూడిన భోజనంను తయారు చేసి స్వాములకు వడ్డించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

రామగిరి, జనవరి 3 ప్రభాతవార్త



సావిత్రిపూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండలంలో పలు చోట్ల సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ననకోటలోగల మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ ప్రమీళ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులుకలిపి పూలేచిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమెవిద్యాభివృద్ధికోసం, మహిళల్లో చైతన్య తీసుకురావడానికి చేసిన కృషి కొనియాడారు. ఆడపిల్లలు విద్యాభివృద్ధిపై అవగాహన కల్పించి చదువు చెప్పి మహిళల్లో మొదటి ఉపాధ్యాయురాలిగా అయ్యారన్నారు.

## అనారోగ్య కారణంగా తెదేపా కార్యకర్త కే.లోకేష్ మృతి

కొత్తచెరువు జనవరి 3 ప్రభాతవార్త.



మృతుడి లోకేష్ ఫైల్ ఫోటో

మండల పరిధిలోని బండ్లపల్లి పంచాయతీ కమ్మ వారిపల్లి గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త కుంటి మద్ది లోకేష్ (45) అనారోగ్య కారణంగా గురువారం రాత్రి మృతి చెందారు. మృతుడు లోకేష్ కి భార్య విజయమ్మ, ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు,విషయం తెలుసుకున్న మండల తెదేపా నాయకులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి సాలక్క గారి శ్రీనివాసులు. మాజీ సర్పంచ్ లు బండపల్లి క్రిష్టప్ప, కేశప్ప, లీగల్ సెల్ అధ్యక్షులు లాయర్ కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ సురేష్, తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి...

చెన్నేకొత్తపల్లి, జనవరి, 03 ప్రభాతవార్త



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గ్రామాలలోని ప్రజలు, వ్యాధుల బారిన పడకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు, శుక్రవారం, చెన్నే కొత్తపల్లి మండలం లోని ఎన్ ఎస్ గేట్ పి. హెచ్. సి,పరిధి లోని కను ముక్కల, గ్రామంలో వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో, ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్. బి. పి. ఉన్న వారికి,వైద్య పరీక్షలు నిర్వహించి,అలాగే గర్భవతులకు పరీక్షలు చేసి అందరికి మందులు పంపిణీ, పంప్పించేశారు, అలాగే . మంచానికి పరిమితం అయినా, రోగులకు, వారి ఇంటిదగ్గర పరీక్షలు చేసి వారికీ కూడా మందులను పంపిని చేయడం జరిగినది. ఈ సందర్భంగా, సూపర్వైజర్, రామలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు సలహాలు, ఇచ్చారు, గ్రామాలలోని ప్రజలుప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిసుబ్రాంగా ఉంచుకోని ఆరోగ్యంగా ఉండాలని చూసించెను.ఈ కార్యక్రమం లో ఎం ఏ ఎల్ హెచ్ పి, సౌందర్య, హెచ్ ఏ, శ్రీనివాసులు, ఏఎన్ఎం, సునీత,గణేష్, ఆశలు పాల్గొన్నారు.

## పెనుకొండలో పోలీస్ యాక్ట్ అమలు

పెనుకొండ జనవరి3 ప్రభాతవార్త

పెనుకొండ పట్టణంలో జనవరి 1వ తారీకు నుంచి జనవరి 31 వ తారీకు వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉండే విధంగా జిల్లా ఎస్పీ రత్న ఉత్తర్వులు జారీ చేశారని. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. కావునఎవ్వరు కూడా అనుమతి లేకుండా ర్యాలీలు సమావేశాలు సభలు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించ రాదన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించకూడదని,ఎవరైనా సమావేశాలు కానీ ర్యాలీలు కానీ నిర్వహించాలంటే పెనుగొండ డిఎస్పీ కి 48 గంటల ముందర అనుమతి కొరకు దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని అన్నారు. అనుమతి లేకుండా ఎవరైనా సమావేశాలు సభలు ర్యాలీలు రాస్తారోకోలు నిర్వహిస్తే వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకొని బడతాయన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు సామాగ్రి పంపిణీ..!



పారిశుద్ధ కార్మికులకు సామాగ్రి పంపిణీ చేస్తున్నఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ జనవరి 3 ప్రభాతవార్త,

మడకశిర పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేమని ఎమ్మెల్యేరాజు తెలిపారు, శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనంలో సామాగ్రిని ఎమ్మెల్యే రాజు చేతుల మీదుగా 45 మంది పారిశుద్ధ కార్మికులకు డెటాల్ సబ్బులు 2, నూనె లీటర్, గ్లాజులు 2 జతలు, సేఫ్టీ అప్రాన్ 2, రెయిన్ కోట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ: పారిశుద్ధ కార్మికుల అంకితభావంతో అందించే సేవలతోనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటున్నారని గుర్తు చేశారు, గతంలో కరుణ కష్ట సమయంలో కూడా పారిశుద్ధ కార్మికులకు జగన్ ప్రభుత్వం కనీసం సానిటరీ వస్తువులు కూడా ఇవ్వలేదని ప్రాణాలు పోతున్న పట్టించుకోవడంలేదని తెలిపారు, కూటమి ప్రభుత్వం పారిశుద్ధ కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు,ఎమ్మెల్యే రాజుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పారిశుద్ధ కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు ఉమాశంకర్, హనుమంతు, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, మాజీ వైస్ చైర్మన్ నాగరాజు, రవీంద్రారెడ్డి, మున్సిపల్ ఏఈ మురళి, తాలూకా బీసీ సెల్ నాయకుడు తిప్పేస్వామి,నాయకులు ,కార్యకర్తలు, పారిశుద్ధ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో పంట కొత ప్రయోగాలు

బత్తలపల్లి, జనవరి 3 ప్రభాతవార్త



పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

మండల కేంద్రంలో అధికారులు కంది పంటలో పంట కోత ప్రయోగాలను నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని సర్వే నంబర్ 197 2 తీ సర్వేనంబర్ రైతు కళావతి, 1999లో రైతు హరిప్రసాద్ కంది పొలం లో 10 10 కులతలతో పంటకొత ప్రయోగాలు మండల మండల వ్యవసాయ అధికారి ఓబరెడ్డి పర్యవేక్షణలో విహెచ్ఏ హరిప్రియ నిర్వహించారు. ఈకార్యక్రమంలో భీమా కంపెనీ కోఆర్డినేటర్ మంజునాథ్, సురేంద్ర బాబు, ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీ నరసింహ శర్మ, రైతులు పాల్గొనినారు.

## 8న అంబేద్కర్,జగజ్జీవన్ రావు విగ్రహ ప్రతిష్టాపనకు తరలిరండి



సమావేశపు దృశ్యం

అమరాపురం జనవరి 3 ప్రభాతవార్త

మడకశిర మండలపరిదిలోని బేగార్లపల్లి గ్రామంలోఈ నెల 8 న జరిగే అంబేద్కర్ ,జగజ్జీవన్ రావు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనివిజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పీటీసీ నరసింహామూర్తిలు కోరారు.మండల కేంద్రంలో టిడిపి పార్టీ కార్యాలయంలో నాయకులు,కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈయన ఈనెల 8నుంచి ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి మంత్రి, ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి,మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, విశ్వేశ్వర,వలసమాజీ సర్పంచ్ చంద్రశేఖర్, నాగోనపల్లి మంజునాథ్, బంగారప్ప నాగరాజు, చెరువు ప్రెసిడెంట్ నరసింహామూర్తి , పట్టణ టిడిపి అధ్యక్షులు నాగరాజు, డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, మద్దనకుంట రఘు,మైనారిటీ అధ్యక్షులు దాదు, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్.జయ కుమార్, మాజీ సర్పంచ్ శకనప్ప, నిడ్ర గట్ట మాజీ సర్పంచ్ హనుమంతరాయ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బి.టి.చన్నప్ప, టిడిపి ఎస్సీ సెల్ కమిటీ నాయకులు గౌడనకుంట నాగరాజు, నీలకంఠ,ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు,మాల మహానాడుఅధ్యక్షులు పాండురంగప్ప,రాజశేఖర్ ,మంజునాథ్ ,నీలకంఠ తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

గుడిబండ, జనవరి 3 ప్రభాతవార్త



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

సావిత్రి బాయి పూలే 193 వ జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గుడిబండ ఎంజెపి కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులను శాలువా కప్పి పూలమాల వేసి సత్కరించారు ఉత్తమ మహిళా అధ్యాపకురాలుగా వైస్ ప్రిన్సిపాల్ లలిత ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సావిత్రి బాయి పూలే గా వేశ దారణ వేసిన అమ్మాయి చూపరులను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ లలిత,అనురాధ, మంజుల,దుర్గ,పార్వతి,అర్చన,శైలజ,ప్రమీల,ఆనిలమ్మ,శ్వేత,శివలింగప్ప, శ్రీనివాసులు, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ యశ్వంత్, పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో కందుల నిల్వలు పరిశీలించిన ఏవో

- త్వరలోనే కందుల కొనగోళ్లు ప్రారంభమవుతాయని వెల్లడి

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త



మార్కెట్ యార్డులో కందుల నిల్వలను పరిశీలిస్తున్న ఏవో జి.శుభకర్

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ మార్డులో కందుల నిల్వలను మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ శుక్రవారం పరిశీలించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి రైతులు రబీ పంట కాలంలో పండించిన కందులను విక్రయించడానికి మార్కెట్ యార్డుకు తరలించి ఆరబెడుతుండగా ఆయన పరిశీలించి రైతులతో దిగుబడిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏవో జి.శుభకర్ మాట్లాడుతూ వచ్చే వారం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనగోళ్లు ప్రారంభమవుతాయని దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం కందులకు ఇదివరకే క్వింటాల్ 7,550 రూపాయలుగా మద్దతు ధరను ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్.భరత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్త గాజుల చంద్రమోహన్ క్యాన్సర్ వ్యాధితో మృతి

మృతదేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన పల్లె

కొత్తచెరువు జనవరి 3 ప్రభాతవార్త



గాజుల చంద్రమోహన్ మృతదేహానికి పూలమాలలు వేస్తున్న మాజీమంత్రి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రైతు సంఘం ఉపాధ్యక్షులు , స్టోర్ డీలర్ గాజుల చంద్ర మోహన్ గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం తుది శ్వాస విడిచారు మృతుడు వివరాలు కొత్తచెరువు మండల కేంద్రంలో నివాసం ఉంటున్న రిటైర్డ్ వీఆర్వోరెడ్డిశ్రీరాములు పెద్ద కుమారుడు గాజుల చంద్రమోహన్ గతమూడునెలల నుంచి క్యాన్సర్‌వ్యాధితో బాధపడుతున్నారు మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌లోని బసవతారక హాస్పిటల్లో, బెంగళూరు లోని వైదేహి హాస్పిటల్ నందు కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధి కోసం చికిత్స చేయించుకున్నారు అయినా నయం కాకపోవడంతో పుట్టపర్తి లో ఉన్న ఆయుర్వేదిక్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు ఆయనకు భార్య గాజుల చంద్ర కళ, పిల్లలు జాహ్నవి, ప్రమీలను ఉన్నారు ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి కోల్పోవడంతో కుటుంబ సభ్యులు భార్య, పిల్లలు కన్నీటి పర్యంతమయ్యారు తెదేపా నాయకులు కార్యకర్తలు ద్వారా విషయం తెలుసుకొని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చంద్రమోహన్ మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యుల భార్య ,పిల్లలు ఓదార్చి, మనోధైర్యం కల్పించారు పలువురు తెదేపా నాయకులు ఒక మంచి కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. మాజీ మంత్రి పల్లె వెంట కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి సలక్క గారి శ్రీనివాసులు, బండ్లపల్లి రాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, కాంట్రాక్టు లక్ష్మీనారాయణ, సర్ఫుద్దీన్, మాణిక్యం బాబా, తదితరులు పాల్గొన్నారు

## సమస్యలుపరిష్కారానికే గ్రామ రెవిన్యూ సదస్సులు

తహసిల్దార్ మారుతి ప్రసాద్

అమరాపురం జనవరి 3 ప్రభాతవార్త



రెవిన్యూ సదస్సు దృశ్యం

మండలంలోని రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు మండల తహసిల్దార్ మారుతీ ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని నిడ్ర గట్ట గ్రామ సచివాలయం వద్ద గ్రామ రెవెన్యూ సదస్సును శుక్రవారంనిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, స్థానిక సర్పంచ్ రాధమ్మ లోకేష్, గ్రామ కార్యదర్శి ఈరన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను రెవిన్యూ సదస్సులో అర్జీలు సమర్పిస్తే సమస్యలను పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. మండలంలోని రెవిన్యూ పరమైన సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మోటేషన్లు ,సెటిల్ కాని భూములు సమస్యలను పరిష్కారం చేయాలని రైతులు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు దారి లేదని స్థానిక సర్పంచ్ సమక్షంలో రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమం నందు రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ,దేవదాయ శాఖ సురేష్ ,గ్రామ ప్రజలు ,స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మద్దెలచెరువు సూరి వర్ధంతి వేడుకలు

నివాళులర్పించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి

కనగానపల్లి జనవరి 3 ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, సూరి భార్య గంగుల భానుమతి

మండలంలోని మద్దెలచెరువు గ్రామంలో శుక్రవారం గంగుల సూర్యనారాయణ రెడ్డి అలియాస్ మద్దెల చెరువు సూరి 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మద్దెల చెరువు సూరి భార్య గంగుల భానుమతి తో పాటు వైసీపీ నాయకులు సూరి సమాధికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈసందర్భంగా మాజీఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మద్దెల చెరువు సూరి బడుగు, బలహీన వర్గాల కోసం పని చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో వైసీపీమండలకన్వీనర్ మామిళ్ళపల్లి అమర్నాథ్ రెడ్డి, జడ్పిటిసి మారుతి ప్రసాద్, గంగుల సుధీర్ రెడ్డి, సూరికుటుంబ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

- ఐసిడిఎస్ సిడిపిఓ కవితా దేవి

కనగానపల్లి జనవరి 3 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఓ కవితాదేవి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం భారతదేశం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఐసిడిఎస్ సిడిపిఓ కవితా దేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సిడిపిఓ కవితా దేవి మండల విద్యాశాఖ అధికారి అరుణమ్మ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆదర్శ మహిళ అని ఆమె మహిళలకోసం ఎన్నోపోరాటాలు చేసిందని అలాగే ఆమె ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ కూడా మహిళల కోసం అనేక పోరాటాలు చేశారని అందులో సతీసహగమనం కు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మహిళ అని అన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళలు ముందుకు నడవాలని అన్నారు. అలాగే మగపిల్లలతో దీటుగా ఆడపిల్లల్నికూడా బాగా చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీధర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ప్రశాంతి, వాణి, ఏఎస్ఐ నూర్ మహమ్మద్, అంగన్వాడీలు లక్ష్మీదేవి, పూజారి అనిత, రమాదేవి, మల్లిక, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న జడ్పీ గదులకు వేలం

బత్తలపల్లి, జనవరి 3 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆనుకుని ఉన్న గదులకు వేలం వేయబడునని ఎంపీడీవో నరసింహనాయుడు తెలియజేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని బాలుర జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రహరీకి ఆనుకొని ఉన్న జిల్లా పరిషత్తుకు చెందిన మూడు అద్దె గదులకు ఈనెల 7వ తేదీ మంగళవారము బహిరంగ వేలం నిర్వహించున్నారు. షాపులు కావలసినవారు రూ. 10,000లు ధరావత్తు మొత్తము డిమాండు డ్రాఫ్టు ఎంపీడీవో, బత్తలపల్లి పేరు మీద తీసి వేలంకు హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

## అక్షరజ్యోతులు వెలిగించిన మహోన్నతమూర్తి సావిత్రిబాయి పూలే

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్.హరిప్రసాద్ యాదవ్

- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో ఘనంగా జయంతి వేడుకలు



సావిత్రిబాయి పూలే చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినులు

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త

అణగారినవర్గాల వారి జీవితాల్లో అక్షర జ్యోతులను వెలిగించిన మహోన్నతమూర్తి సావిత్రిబాయి పూలే అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి జి.హరిప్రసాద్ యాదవ్, పోలేరమ్మదేవి ఆలయ కమిటీ ఛైర్మెన్ టి.దొడ్డప్ప అన్నారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే (జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం) జయంతిను జేవీవీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన అధ్యక్షతన నిర్వహించి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే విద్య ద్వారానే సమాజంలో మెరుగైన మార్పు వస్తుందని భావించి చదువు చెప్పడం ఒక ఉద్యమంగా నిర్వహించి యావత్ భారతదేశంలోని మహిళా లోకానికి దిశానిర్ధేశం చేసిన గొప్ప సామాజిక విప్లవకారిణి అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పోలేరమ్మదేవి దేవాలయం ఆలయ కమిటీ ఛైర్మెన్ టి.దొడ్డప్ప గురుకులంలో సదుపాయాల కల్పనకై 5,000 రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.జయమ్మ, గైడ్ టీచర్లు ఎం.కుళ్లాయమ్మ, వి.మాధవి తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక భూమి సమస్యల పరిష్కారానికి ఇది సువర్ణ అవకాశం

-స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి తిప్పేనాయక్

-చాబాల గ్రామంలో రెవెన్యూ సదస్సుకు హాజరైన ఆర్డీఓ శ్రీనివాసులు

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న సర్పంచ్ మల్లెల జగదీష్

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న భూమి సమస్యలను పరిష్కరించుకోవ డానికి ఇది సువర్ణ అవకాశమని కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి తిప్పేనాయక్, ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు గ్రామసభ సర్పంచ్ మల్లెల జగదీష్ అధ్యక్షతన జరుగగా వారితోపాటు తహశీల్దార్ నయాజ్ అహమ్మద్, దేవాదాయశాఖ ఏసీ రాణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి తిప్పేనాయక్, ఆర్డీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం మీ ముందుకు వస్తోందని మీ భూములకు సంబంధించిన అభ్యంతరాలను భూ యజమానులు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులు నిర్ధేశించిన సమయంలోగా దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తారన్నారు. అన్ని పిటీషన్లు ఆర్‌టీజీఎస్ గ్రీవెన్స్ పోర్టల్లో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన విండోలో నమోదు చేస్తారన్నారు. 1బీ రిజిస్టర్, 22 (ఏ) జాబితాలను అందుబాటులో ఉంచడం జరిగిందని 2019కి ముందు భూమి రికార్డులు ఎలా ఉన్నాయి, ఇప్పుడెలా ఉన్నాయో పరిశీలించడం జరుగుతోందన్నారు. భూమి కొలతల్లో తేడాలు, సర్వే నంబర్లలో మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య, భూ విస్తీర్ణంలో తేడాలు, రీసర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, కబ్జాలతో కోల్పోయిన భూములు, అసైన్డ్, చుక్కల భూముల పరాధీనం వంటి వాటిపై వినతులు అందిస్తే పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి గ్రామ సర్పంచ్ బిందెల సోమశేఖర్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్లు కేశవరెడ్డి, నరేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వార్డు సభ్యుడు లేపాక్షి, గ్రామానికి చెందిన నారాయణప్ప, పంపాపతి, శ్రీనివాసులు, ఈశ్వరయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఓ రాంప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని డిసిహెచ్‌ఎస్‌కు వినతి

గుంతకల్లు, జనవరి 3 ప్రభాతవార్త



డిసిహెచ్‌ఎస్‌తో మాట్లాడుతున్న పార్టీ నాయకులు

స్థానిక ప్రభుత్వా సుపత్రిలో పనిచేస్తున్న పరిపాలన అధికారి రాంప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం డిసిహెచ్‌ఎస్ పాల్ రవికుమార్‌కు విన్నవించారు. ఆసుపత్రిలో పనిచేసేమహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించడమేకాకుండా సిబ్బందిని వేధింపులకు గురిచేస్తున్నట్లు ఏఓపై అభియోగాలు వున్నాయి. ఈ విషయాలపై గత నెలలో అధికారులు విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదించారు. విచారణ ఆధారంగా ఏఓపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి సురేష్ తెలిపారు. వినతిపత్రం అందచేసిన వారిలో నాగరాజు, ఓబులరాజు, సాంబ, దావీద్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఇంజనీరింగ్ కార్మికుల ధర్నా

గుత్తి, జనవరి 3 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిఓ నెంబర్ 36 ప్రకారన జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాజా, ఉపాధ్యక్షుడు మురళి, రవిశంకర్, ఆదినారాయణ, నరసింహ, రాజ్‌కుమార్, ముత్తాలు, సాదిక్, శేఖర్, బాబా, రామకృష్ణ, మధు, మహేష్, సూరి, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులు ధర్నా చేస్తున్న దృశ్యం

## గుడిబండలో కిశోరి వికాసం కార్యక్రమం

గుడిబండ జనవరి 3 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

మండల కేంద్రం లోని ఎంజెపి కళాశాల సమావేశం భవనంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ కమలమ్మ ఆధ్వర్యంలో కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ గంగాధర్,సిడిపిఓ శాంతలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా కిశోరీలు వేసే ప్రతి అడుగులో మనమంతా సమష్టి కృషితో చేయూతనిద్దామని పిలుపునిచ్చారు.తదనంతరం కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. కిశోరి వికాసం కార్యక్రమంతో ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్లు వివరించారు. 11నుండి18 ఏళ్ల బాలికలకు విద్య,ఆరోగ్యం,భద్రత,ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ప్రతి గ్రామంలో బడి బయట ఉన్న కిశోరి బాలికల సంఘాలను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించు కొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ దేవీభాయి, ఉపాధ్యాయురాలు రూప,రక్షిత, సంధ్య, అంగన్వాడీ కార్యకర్తలు మహదేవమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ లో బంగారు మెడల్ సాధించిన బుక్కపట్నం విద్యార్థి

బుక్కపట్నం, జనవరి 3 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ అండర్ 17 పవర్ లిఫ్టింగ్ పోటీలు గతవారం విజయవాడలో కృష్ణలంక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి ఇందులో బుక్కపట్నం విద్యార్థి గణేష్ రెడ్డి పదవ తరగతి. అండర్ 17 విభాగంలో 82 కేజీల. క్యాటగిరి 250 కేజీలు రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. గత సంవత్సరం అండర్ 17 లో వెయిట్ లిఫ్టింగ్ లో కూడా సిల్వర్ మెడల్ సాధించాడని .ఫిజికల్ డైరెక్టర్ బి నాగరాజు తెలియజేశారు. పతకం సాధించిన విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు కె జగదీశ్ సారు మరియు ఉపాధ్యాయ బృందం. అభినందనలు తెలియజేశారు.

## నేటి నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాన్న భోజనం

-డొక్కా సీతమ్మ పేరుతో ప్రారంభిస్తున్న కూటమి ప్రభుత్వం

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియ ర్ కళాశాలల్లో విద్యార్థులకు నేటి నుండి మధ్యాన్న భోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తోంది. డొక్కా సీతమ్మ పేరుతో ఈ పథకం ప్రారంభం కానుండగా గ్రామీణ ప్రాంతాల నుండి కళాశాలలకు వచ్చే విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ఇదివరకు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోవున్న సమయంలో పాఠశాలలతోపాటు జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాన్న భోజన పథకం అమలుకాగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిలిపివేసింది. గత ఎన్నికల సయమంలో యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాన్న భోజన పథకాన్ని పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా పథకాన్ని అమలు చేయకపోవడంపై విద్యార్థి సంఘాలు ఇటీవలి కాలంలో ఆందోళన కార్యక్రమాలను ఉద్ధృతం చేశాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతో కళాశాలల్లోనూ మధ్యాన్న భోజన పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించగా శనివారం మధ్యాన్నం 12 గంటలకు అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు లాంఛనంగా ప్రారంభించనున్నారు.



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

## ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

- మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన తోటి ఉపాధ్యాయులు

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త

పట్టణంలోని లక్ష్మినరసింహా కాలనీలోగల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి (జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం) వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయినులు ఇ.పార్వతి, సరిత, ఎం.రేణుకలను షాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎ.గోపాల్, ఉపాధ్యాయులు సాకే భాస్కర్, కృష్ణ మాట్లాడుతూ సమాజంలో మహిళా ఉపాధ్యాయినుల పాత్ర అనిర్వచనీయమని వారు అటు కుటుం బాలను, ఇటు పాఠశాలలో పిల్లలను సరిదిద్దుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కిష్టప్ప, గోపాల్, కృష్ణ, రుషేంద్ర, శివ, రామక్రిష్ణ, లక్ష్మినారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా ఉపాధ్యాయినులను సత్కరిస్తున్న దృశ్యం

## పడిపూజకు హాజరైన శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గంటౌన్, జనవరి 03 ప్రభాతవార్త:

పట్టణంలోని టిడిపి నాయకులు డియన్ మూర్తి ఏర్పాటు చేసిన పడి పూజలో కళ్యాణదు ర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు. డియస్ మూర్తి ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడున్న అయ్యప్పస్వాముల మాలాదారులను, భక్తులను అప్యాయంగా పలకరించారు. అయ్యప్పస్వాములకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, అయ్యప్పమాల ధరించిన స్వాములు పాల్గొన్నారు.



వైభంగా నిర్వహించిన పడిపూజలో పాల్గొన్న అమిలినేని సురేంద్రబాబు

## నేడే ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

ప్రారంభోత్సవానికి హాజరుకానున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

కొత్తచెరువు జనవరి 3 ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మంచి ఆహారం అందించాలనే సదుద్దేశంతో నేడు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభిస్తున్నట్లు పాఠశాల జిల్లా విద్యాశాఖ అధికారి జీ క్రిష్టప్ప తెలిపారు కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకంను మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్లత తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, డిఐఈ ఓ రఘునాథ్ రెడ్డి విచ్చేయుచున్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు.

## వేరుశెనగలో లద్దె, ఎర్రగొంగళి పురుగు నివారణ చర్యలు చేపట్టండి

- మోపిడిలో పంటను పరిశీలించి జిల్లా వ్యవసాయధికారి ఉమామహేశ్వరమ్మ

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త



మోపిడి గ్రామంలో వేరుశెనగ పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి (జేడీఏ) ఉమామహేశ్వరమ్మ

వేరుశెనగ పంటలో లద్దె, ఎర్రగొంగళి పురుగు ఉద్ధృతి కనిపిస్తోందని రైతులు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి (జేడీఏ) ఉమామహేశ్వరమ్మ సూచించారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని మోపిడి గ్రామంలో రబీ పంట కాలంలో సాగులోవున్న వేరుశెనగ, పప్పుశెనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ పురుగుల ఉద్ధృతి నివారణకు క్వినాల్‌ఫాస్ 2 ఎంఎల్ మందును ఒక లీటరు నీటితో కలిపి పంటపై పిచికారి చేయాలన్నారు. శెనగ పంటలో వేరు కుళ్ళు తెగులు, ఎండు తెగులు ఉద్ధృతి అధికంగా ఉందన్నారు. రాబోయే సీజన్లలో ఈ పరిస్థితిని నివారించడానికి వేసవి దుక్కుల్లో ట్రైకోడెర్మా విరిడిని పశువుల ఎరువులో కలుపుకొని వేసుకోవాలన్నారు. జొన్న పంటతో పంట మార్పిడి చేసుకుంటే ఈ తెగులు పునరావృతం కాకుండా చూసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి, ఏడీఏలు శైలజకుమారి, శ్రీనివాసులు, నారాయణనాయక్, ఏవో శుభకర్, ఏఈఓ భరత్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఎల్‌సీ కాలువపై జంగిల్ క్లియరెన్స్, గరుసుమట్టి పనులు

- నెరమెట్లవద్ద 10వ డిస్ట్రిబ్యూటరీను పరిశీలించిన జేఈ, సాగునీటి సంఘం బాధ్యులు

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త



హెచ్ఎల్‌సీ ప్రధాన కాలువను పరిశీలిస్తున్న హెచ్ఎల్‌జీ జేఈ నజీరుద్దీన్, సాగునీటి సంఘం బాధ్యులు

తుంగభద్ర హైలెవెల్ కెనాల్ (హెచ్ఎల్‌సీ) పొడవునా కాలువ గట్లపై మొలచిన ముళ్లచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించడానికి జంగిల్ క్లియరెన్స్‌తో పాటు, కాలువగట్లపై గుంతలను గురుసు మట్టితో పూడ్చివేసే పనులను త్వరలోనే చేపట్టడం జరుగుతుందని హెచ్ఎల్‌సీ జేఈ నజీరుద్దీన్ తెలిపారు. కాలువలను బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంవద్ద హెచ్ఎల్‌సీ 10వ డిస్ట్రిబ్యూటరీ కాలువను బొమ్మనహాల్ మండలం కల్లుదేవనహల్లి సాగునీటి సంఘం అధ్యక్షులు గోవిందవాడ సుంకన్న, 12వ ప్రాదేశిక సభ్యులు నెరమెట్ల తిప్పారెడ్డి, రైతులతో కలిసి పరిశీలించారు. కాలువ పొడవునా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై జేఈ వారితో చర్చించి నమోదు చేసుకున్నారు. ప్రభుత్వం అనుమతులిచ్చిన వెంటనే పనులను ప్రారంభించడం జరుగుతుందని జేఈ నజీరుద్దీన్ తెలిపారు.

## కాలనీకు వెళ్లిన ఎండీయూ.. లబ్దిదారులకు రేషన్ సరుకుల పంపిణీ

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త



ఎండీయూ ద్వారా రేషన్ కార్డు లబ్దిదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పట్టణంలోని 10వ వార్డు పాత బళ్లారి రోడ్డు 4వ బ్లాక్‌లోని రేషన్ కార్డు లబ్దిదారులకు శుక్రవారం ఎండీయూ వాహనం ద్వారా రేషన్ సరుకుల పంపిణీ జరిగింది. గురువారం ఆ కాలనీకు చెందిన రేషన్ కార్డు లబ్దిదారులు ఏడాది కాలంగా రేషన్ సరుకుల కోసం ఇబ్బందులు పడుతున్నామని అయినా ఎవరూ పట్టించుకోవడంలేదని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ రాము వెంటనే స్పందించి ఎండీయూ ఆపరేటర్, ఆ ప్రాంత ఎఫ్‌పీ షాపు డీలర్లతో మాట్లాడి ఎండీయూ వాహనాన్ని కాలనీకు పంపి దగ్గరుండి రేషన్ సరుకులను పంపిణీ చేయించారు. దీంతో కాలనీ ప్రజలకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినెలా క్రమం తప్పకుండా ఎండీయూ ద్వారా రేషన్ సరుకులు పంపిణీ జరిగేలా చూడాలని కోరారు.

## దుర్గాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త



పట్టణంలోని దుర్గాభవాని ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పుష్యమాస చవితి శుక్రవారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. తెల్లవారుజామున అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకొని అర్చనలు చేయించారు. ఆలయ కమిటీ భక్తులుకు తీర్థ ప్రసాదాలు అందించింది.

## వై.రాంపురం, మైలారంపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

-వివిధ సమస్యల పరిష్కారానికై అధికారులకు 24 అర్జీలు

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల పంచాయతీ పరిధిలోగల వై.రాంపురం, మైలారంపల్లి గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ గ్రామాల్లో దీర్ఘకాలికంగా ఉన్న భూమి సమస్యలను పరిష్కరించి రెవెన్యూ రికార్డులను స్వచ్ఛంగా ఉంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. భూముల సమస్యలను ప్రజలు అర్జీల రూపంలో సమర్పిస్తే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. మైలారంపల్లి గ్రామంలో గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల ఏర్పాటుకై పేదలకు పట్టాలిచ్చిన భూమిలో పీఏబీఆర్ బ్యాక్ వాటర్ నిలవడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా తహశీల్దార్ క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వై.రాంపురం గ్రామంలో భూమి సమస్యల పరిష్కారానికి 11 అర్జీలు, మైలారంపల్లి నుండి 13 అర్జీలు అధికారులకు అందాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేవరాజ్, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పవన్‌కుమార్, దేవాదాయశాఖ మండల ఇంచార్జ్ విజయ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, వీఆర్‌ఓలు గోపాల్, వెంకటనాయుడు, నాగన్న, లాల్‌బాషా, సర్వేయర్లు మహబూబ్‌బాషా, అనీల్, జయరాం, భాస్కర్, సురేంద్ర, రామ్‌చరణ్, పంచాయతీ కార్యదర్శి అరుణ్‌కుమార్, ఇంజనీరింగ్, డిజిటల్, వెటర్నరీ అసిస్టెంట్లు రేవంత్, అమరేష్, కరీముల్లా, ఏఎన్‌ఎం రాధిక, టీడీపీ నాయకులు వి.కేశన్న, గోడి సత్యనారాయణ, నారాయణస్వామి, పి.వెంకటరమణ, పి.ఎర్రిస్వామి, వి.ఆదినారాయణ, హెచ్.శంకరయ్య, హెచ్.నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖోఖో పోటీలకు చిన్నహోతూరు విద్యార్థిని సి.అనిత

-విద్యార్థినిను అభినందించిన ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త



జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థిని సి.అనితతో హెచ్‌ఎం ఎంబీఎల్ ప్రసాద్, పీడీ ప్రభాకర్

నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం చిన్నహోతూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సి.అనిత అనే విద్యార్థిని జాతీయస్థాయి అండర్-14 ఖోఖో పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంబీఎల్ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. గత నెలలో గుంటూరు జిల్లా కారంపూడిలో జరిగిన ఎస్‌జీఎఫ్ స్టేట్ మీట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సి.అనీత రాష్ట్ర జట్టుకు ఎంపికైందన్నారు. ఆమె ఈనెల 10వ తేదీ నుండి 15 వరకు మహారాష్ట్రలో జరిగే స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ సి.అనిత మంచి ప్రతిభ కనబర్చాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, మునీంద్ర, మస్తాన్, మల్లికార్జున, నారాయణస్వామి, కృష్ణ, రజనీకుమారి, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదవాలి

- ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్

పావగడ, జనవరి 3 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్

విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదవాలని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి. వెంకటేష్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన కాలేజ్ సంభ్రమ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని విద్యపై శ్రద్ధ చూపాలన్నారు. ప్రతి విద్యార్థి ధ్యేయం పెట్టుకుని చదవాలన్నారు. ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. త్వరలోనే డిప్లమో కళ్యాశాలను కూడా తాలూకాలో ప్రారంభిస్తామన్నారు. ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు కోటి 50 లక్షల రూపాయలను మంజూరు చేసి అభివృద్ధి పనులను చేస్తున్నట్లు తెలిపారు. 2400 కోట్ల రూపాయలతో తుంగభద్ర త్రాగునీటి యోజన ద్వారా తాలూకా ప్రజలకు త్రాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి సిద్దరామయ్యతో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పావగడలో ట్రాఫిక్ సమస్య అధఙకం క ఆవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని త్వరలోనే బైపాస్ నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేఎస్ఆర్‌టిసి బస్టాండ్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. సోలార్ పార్క్‌తో ప్రపంచంలోనే ప్రథమ స్థానాన్ని నెలకొందన్నారు. 2వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిర్మించే సోలార్ పార్కును ముఖ్యమంత్రిచే ప్రారంభించనున్నట్లు తెలిపారు. పావగడ మున్సిపాలిటీలోనూ 230 మంది పేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేసి ఇండ్లను కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. తాలూకా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ.. కళాశాలకు ఎమ్మెల్యే స్పందించిన సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పావగడ మున్సిపల్ అధ్యక్షుడు రాజేష్, కౌన్సిలర్ టెంకాయలు రవి, హనుమంతరాయప్ప, కొత్తూరు ప్రభాకర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రోత్సాహక బహుమతులు అందించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## సచివాలయం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

లేపాక్షి, జనవరి 3 ప్రభాతవార్త

సచివాలయం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం లేపాక్షి మండల సచివాలయం ఉద్యోగులు ఎంపిడిఒ నరసింహమూర్తికి వినతిపత్రం అందచేశారు. సచివాలయం ఉద్యోగులను ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడడం, నిరంకుశంగా వ్యవహరించడం, అత్యవసర సమయాల్లో కూడా సెలవులు మంజూరు చేయక వ్యక్తిగత కక్షలకు పాల్పడడం, జీతాల బిల్లులను సకాలంలో పెట్టక ఇబ్బందులు కలిగించడం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంపిడిఒకు వినతిపత్రం అందచేశారు.



ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న సచివాలయం ఉద్యోగులు

## ఎంపిపి పెద్దన్నను విమర్శించే స్థాయి మీకు లేదు

- కన్వీనర్‌ను హెచ్చరించిన మండల ఎస్సీ, బిసి నాయకులు

బెలుగుప్ప, జనవరి 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల టిడిపి ఎస్సీ, బిసి నాయకులు ఎంపిపి పెద్దన్నను విమర్శించే స్థాయి నీకు తగదు అని మండల కన్వీనర్ మచ్చన్నను హెచ్చరించారు. కనీసం మీ గ్రామంలో వార్డు మెంబర్‌గా కూడా గెలువలేని నీవు ప్రత్యక్ష రాజకీయాల్లో మా నాయకుడు టిడిపి పెద్దన్నను విమర్శించడం ఏంటన్నారు. కనీసం ఎప్పుడు కూడా ఎన్నికల్లో పాల్గొనలేదన్నారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఆరు సార్లు పోటీ చేసి ఒక్కసారి గెలిచి ఆ గెలుపుకు మధుసూదన్‌రెడ్డి, శివరామిరెడ్డిల కృషితో ఒక్కసారి గెలిచారన్నారు. విశ్వేశ్వర్‌రెడ్డి సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల్లో నాయకుల్లో చలామని అయిన మూడు పార్టీలకు ద్రోహం చేసి వైఎస్‌ఆర్‌సిపికి ఎమ్మెల్యేగా నిలబడుతున్నావ్. నీకు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్లు అనిపించలేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పేస్వామి, శ్రీరంగపురం తిప్పేస్వామి, తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి దేవప్ప, శ్రీధర్, నాగరాజు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుంతకల్లు, జనవరి 3 ప్రభాతవార్త

సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యతని ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, వేణుగోపాల్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని ఐటిఐ కళాశాలలో డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో లింగవివక్షత, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల కారణంగా అనారోగ్య, కుటుంబసమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అలాగే లింగవివక్షత చూపకుండా ఆడ, మగ పిల్లలను సమాన దృష్టితో చూడాలని సూచించారు. బాల్య వివాహాలు చేసినా ప్రోత్సహించినా జైలు శిక్ష తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఆశా కార్యకర్తలు, హెల్త్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగి మృతి పట్ల సంతాపం

గుత్తి, జనవరి 3 ప్రభాతవార్త



తహశీల్దార్ నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తాడిపత్రి రెవెన్యూ కార్యాల యంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధు లు నిర్వహిస్తున్న గుత్తికి చెందిన అనిల్‌కుమార్ మృతి పట్ల రెవెన్యూ అధికారులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం తాడిపత్రి తహశీల్దార్ రజాక్‌వలి ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం కుటుంబసభ్యులకు 25వేల రూపాయల మేర ఆర్థిక సాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక భారతదేశం

-అధ్యక్షులు మౌలానా మహమ్మద్



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందచేస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 3 ప్రభాతవార్త

భారతదేశం కుల మత సామరస్యానికి ప్రతీకగా ప్రతి ఒక్కరిని సమాన స్థాయిలో చూపిన ఘనత మన దేశానికి దక్కిందని సఫా బైతుల్‌మాల్ ఇండియా అధ్యక్షులు హజరత్ మౌలానా మహమ్మద్‌సాహెబ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సఫా బైతుల్‌మాల్ సంస్థలో నలుగురు విద్యార్థులు తమ ఖురాన్ పఠనాన్ని పూర్తి చేసుకోవడంతో వారిని ఆయన సత్కరించి ప్రశంసాపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముస్లింలతో పాటు హిందువులు హాజరుకావడం హర్షనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ మధు, నగేష్, మాజీ సర్పంచు హుస్సేన్‌పీరా, రఫీ, నిర్వాహకులు అబ్దుల్‌హక్, హాఫీజ్, ఖాలీద్, అబ్దుల్‌కలాం, హఫీజ్, ఉలమాలు పాల్గొన్నారు.

## బండగేరిలో నూతన పైపులైన్ ఏర్పాటు

గుత్తి, జనవరి 3 ప్రభాతవార్త



నూతన పైపులైన్ ఏర్పాటు చేసిన దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని బండగేరిలో నూతనంగా ప్రజల సౌకర్యార్థం పైపులైన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 2 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం పైపులైన్‌ను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ హేమచంద్ర, టిడిపి కన్వీనర్ ఎంకె చౌదరి, వైకాపా కన్వీనర్ హుస్సేన్‌పీరా, కౌన్సిలర్లు బుసా రూపావతి, నద్దిముల్లాఫారుక్, తదితరులు పాల్గొన్నారు.

## కాగానపల్లి పొలాల్లో గాయాలతో కృష్ణజింక

గోరంట్ల, జనవరి 3 ప్రభాతవార్త



జింకను స్వాధీనం చేసుకుంటున్న అటవీశాఖాధికారులు

గోరంట్ల మండలం బూదిలి పంచాతయా కాగానపల్లి గ్రామ పంట పొలాల్లో ఒక కృష్ణజింక కదలలేని స్థితిలో పడి వుండడాన్ని గ్రామస్తులు గమనించారు. ఈ సమాచారాన్ని స్థానిక అటవీశాఖ సిబ్బంది కె.రాహుల్, జి.రామకృష్ణలకు ఇవ్వడంతో వారు హుటాహుటిన అక్కడికి చేరుకుని గాయపడి వున్న జింకను స్వాధీనం చేసుకుని చికిత్సల నిమిత్తం పుట్టపర్తిలోని కరుణ సొసైటీకి అప్పగించారు.

